భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

2, సెప్టెంబర్ 2026, బుధవారం | భారత్ సమాచార్

# ఎదిరించినా.. ఆపలేకపోయారు, ఒకే వ్యక్తి.. 3 Powerful roles!




**భారత్ సమాచార్, సినిమా**: సెప్టెంబర్ 2.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు ఇది కేవలం ఒక తేదీ కాదు.. ఒక పండుగ రోజు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే ఈ రోజున సోషల్ మీడియా నుంచి థియేటర్ల వరకు సందడి కనిపిస్తుంది. థియేటర్‌లో ఆయన పేరు కనిపిస్తే చాలు.. ఫ్యాన్స్‌లో వైబ్రేషన్స్ మొదలవుతాయి. స్క్రీన్‌పై ఎంట్రీ అంటే విజిల్స్.. డైలాగ్ అంటే అరుపులు.. సినిమా హిట్ అయితే సోషల్ మీడియాలో ఒకటే ట్రెండ్. కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ కథ మరింత ఇంట్రెస్టింగ్. ఒకవైపు సినిమాల్లో అదే క్రేజ్‌తో కొనసాగుతున్న పవర్ స్టార్.. మరోవైపు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న జనసేన అధినేత. ప్రజా సమస్యలు, ప్రభుత్వ బాధ్యతలు ఒకవైపు.. సినిమా షూటింగ్స్ మరోవైపు. సినిమా, పాలన.. రెండు భిన్నమైన ప్రపంచాలను బ్యాలెన్స్ చేస్తూ పవన్ తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. సినిమా స్టార్‌గా ఎదగడం ఒక ఎత్తయితే.. రాజకీయాల్లో పార్టీని స్థాపించి, ఎన్నో సవాళ్లు ఎదుర్కొని, ఓటమి తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా డిప్యూటీ సీఎం స్థాయికి చేరుకోవడం మరో ఎత్తు. అందుకే ఆయన కథ కేవలం సినిమా బయోగ్రఫీ కాదు.. సక్సెస్, ఫెయిల్యూర్, కమ్‌బ్యాక్, సినిమా, రాజకీయాలు, బాధ్యతలు కలిసిన రియల్ లైఫ్ జర్నీ. కొణిదెల కళ్యాణ్ బాబు నుంచి పవర్ స్టార్‌గా.. అక్కడి నుంచి జనసేన అధినేతగా.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా ఎదిగిన ఈ ప్రయాణం ఎలా సాగింది? ఈ బర్త్ డే స్పెషల్‌లో ఆయన జీవితంలోని ప్రతి కీలక మలుపును ఇప్పుడు తెలుసుకుందాం.